
**అధ్యక్షులు**
**డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్**
ప్రథమ అధ్యక్షత్వములో
రెండవ సలహాదారులు



# అసాధారణ స్థితిలో సురక్షితంగా క్రిందకు దిగుట

కొంతకాలం క్రితం నా భార్య, హార్రియట్, నేను ఒక అద్భుతమైన విమానాల ప్రదేశమును చూస్తూ ఒక విమానాశ్రయము వద్ద ఉన్నాము. అది గాలి ఎక్కువగా వీస్తున్న రోజు, ఒక్కొక్కటి ఊగునట్లు మరియు ఆగమనమునందు కంపించుటను కలిగిస్తూ, తీవ్రంగా ఉధృతమైన గాలులు సమీపిస్తున్న విమానమును వ్యతిరేకంగా కొట్టాయి.

ప్రకృతి మరియు యంత్రము మధ్య పోరాటాన్ని మేము గమనించినప్పుడు, నా స్వంత విమాన శిక్షణ మరియు నేనక్కడ నేర్చుకొన్న సూత్రాలవైపు, తరువాత శిక్షణలో మిగిలిన పైలట్లకు బోధించిన సూత్రాల వైపు నా మనస్సు మళ్ళింది.

"అసాధారణ స్థితి ఉన్నప్పుడు కంట్రోల్స్‌తో పోరాడవద్దు. నేను వారితో చెప్పేవాడిని. "నెమ్మదిగా ఉండుము; ఎక్కువగా స్పందించవద్దు. విమాన బాట మధ్య గీతపై మీ కళ్ళను కేంద్రీకరించి ఉంచాలి. మీరు కోరిన ఆగమన మార్గము నుండి మీరు దారి మళ్ళిన యెడల, సత్వరమైనవి కాని సరైన సవరణలను చేయుము. మీ విమాన సాధ్యతను నమ్ముము. అసాధారణ స్థితి బయటకు నడుపుము."

అనుభవముగల పైలట్లు తమ చుట్టూ జరుగుచున్న విషయాలను ఎల్లప్పుడు అదుపులో ఉంచలేమని వారు గ్రహిస్తారు. వారు కేవలము అసాధారణ స్థితిని ఆపలేరు. వారు వర్షము లేక మంచును అదృశ్యము చేయలేరు. వారు గాలి వీచుటను ఆపలేరు లేక దాని గమ్యమును మార్చలేరు.

కాని అసాధారణ స్థితి లేక బలమైన గాలులకు భయపడుట—మరియు ప్రత్యేకంగా వాటి చేత స్తంభింపచేయబడుట తప్పు అని కూడ వారు గ్రహిస్తారు. పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు సురక్షితంగా దించుటకు మార్గము సరైన దారిలో నిలిచియుండి సాధ్యమైనంత ఖచ్చితంగా మార్గమును నెమ్మదిగా నడుపుట.

ఒక విమానము తరువాత మరొక దాని అంతిమ ఆగమనమును చేయుట గమనించి, మరియు పైలట్‌గా నా సంవత్సరాలనుండి నేర్చుకొన్న సూత్రాలను గుర్తుచేసుకొన్నప్పుడు, మన అనుదిన జీవితాల కోసం దీనిలో ఒక పాఠముండదా అని నేను ఆశ్చర్యపడ్డాను.

మన మార్గములో జీవితము ఉంచు తుఫానులను మనము ఎల్లప్పుడు అదుపులో ఉంచలేము. కొన్నిసార్లు విషయాలు కేవలము మన విధానములో జరగవు. నిరాశ, అనుమానము, భయము, విచారము, లేక ఒత్తిడి యొక్క అసాధారణ స్థితిచేత మనము కదిలించబడవచ్చు మరియు విసరివేయబడినట్లు భావించవచ్చు.

ఆ సమయములందు, తప్పుగా జరుగుచున్న సమస్తమునందు పట్టబడి మరియు మన ఆలోచనల కేంద్రముగా మన సమస్యలను చేయుట సులువైనది. రక్షకుడు మరియు సత్యమును గూర్చి మన సాక్ష్యముపై బదులుగా మనము ఎదుర్కొంటున్న శ్రమలపై దృష్టిసారించు శోధన ఉన్నది.

కాని జీవితములో మన సవాళ్ళ ద్వారా దాటుటకు అది శ్రేష్టమైన విధానము కాదు.

అనుభవముగల పైలట్ తన దృష్టిని తుఫానుపైన కాకుండా విమాన బాట యొక్క కేంద్రముపై మరియు ఖచ్చితంగా తాకే బిందువుపై ఉంచినట్లుగా, ఆవిధంగా మనము మన దృష్టిని మన విశ్వాసము యొక్క కేంద్రము– మన రక్షకుడు, ఆయన సువార్త, మరియు మన పరలోక తండ్రి యొక్క ప్రణాళిక–మరియు మన అంతిమ లక్ష్యమైన—మన పరలోక గమ్యమునకు క్షేమముగా వెళ్ళుటపై ఉంచాలి. మనము దేవునిని నమ్మాలి మరియు మన ప్రయత్నముల యొక్క దృష్టి శిష్యత్వము యొక్క జాడపై నిలిచియుండాలి. మనము చేయాలని మనకు తెలిసిన విధంగా జీవించుటపై మన కన్నులు, హృదయము, మరియు మనస్సు నిలిపియుంచాలి.

ఆయన ఆజ్ఞలు సంతోషంగా పాటించుట ద్వారా పరలోక తండ్రి యందు మన విశ్వాసము మరియు నమ్మకమును చూపుట మనకు సంతోషమును మరియు మహిమను తెచ్చును. మనము మార్గము నిలిచియున్న యెడల, అది ఎంత బలమైనదదిగా కనబడినప్పటికిని—ఏ అసాధారణ స్థితి గుండా మనము వెళతాము—మరియు మన పరలోక గృహమునకు క్షేమంగా తిరిగి వెళతాము.

మన చుట్టూ ఉన్న ఆకాశములు నిర్మలంగా ఉన్నను లేక భయపెట్టు మేఘములతో నిండి ఉన్నప్పటికిని, ఆవిధంగా చేసిన యెడల మనకు అవసరమైన సమస్తము చివరకు దయచేయబడతాయని ఎరిగి, యేసు క్రీస్తు యొక్క శిష్యులుగా, మనము దేవుని యొక్క రాజ్యమును మరియు ఆయన నీతిని మొదట వెదకుతాము (మత్తయి 6:33 చూడుము).

ఎటువంటి ముఖ్యమైన జీవితపు పాఠం!

మన కష్టములు, మన ప్రయాసలు, మన అనుమానములు, మరియు మన భయములను గూర్చి మనము ఎక్కువ పీడించబడే కొద్ది ఇంకా కష్టమైనవిగా అవుతాయి. కాని మన చివరి పరలోక గమ్యముపై మరియు శిష్యుల మార్గమును అనుసరించుటతో కలుగు సంతోషములపై—దేవుని ప్రేమించుట, మన పొరుగువారికి సేవ చేయుటపై మనము ఎక్కువ దృష్టిసారిస్తే—అంత ఎక్కువగా ఇబ్బంది మరియు అసాధారణ స్థితిగల సమయాల గుండా విజయవంతంగా మనము దాటగలుగుతాము.

ప్రియమైన స్నేహితులారా, మన మర్త్య ఉనికి యొక్క గాలులు ఎంత భయంకరంగా మన చుట్టూ బిగ్గరగా అరచినప్పటికిని, యేసు క్రీస్తు యొక్క సువార్త, మన పరలోక తండ్రి యొక్క రాజ్యములో సురక్షితంగా దించుటకు శ్రేష్టమైన మార్గమును ఇచ్చును.

---

ఈ సందేశమునుండి బోధన

మనకు అధ్యక్షులు ఉక్‌డార్ఫ్ సలహా, "దేవునిని నమ్మాలి మరియు మన ప్రయత్నముల యొక్క దృష్టి శిష్యత్వము యొక్క జాడపై నిలిచియుండాలి." వారు శ్రమలను ఎదుర్కొన్నప్పుడు సమయములందు "మన చివరి పరలోక గమ్యముపై మరియు శిష్యుల మార్గమును అనుసరించుటతో కలుగు సంతోషములపై," ఏవిధంగా దృష్టి నిలిపియున్నారో మీరు బోధించువారిని అడుగుటకు ఆలోచించుము. కష్టమైన క్షణములందు వారి సాక్ష్యముపై మరియు క్రీస్తుపై వారు దృష్టిసారించు విధానములను గూర్చి ఆలోచించుటకు మరియు వారి జీవితములందు ఆ ఆలోచినలలో ఒకటి లేక ఎక్కువను ఎలా అన్వయించాలో ప్రార్థనాపూర్వకంగా నిర్ణయించుటకు వారిని మీరు ఆహ్వానించుము.

## యువత

# నా సాక్ష్యము యొక్క పునాది

జెన్నిఫర్ వీవర్ చేత

నాకు 16 వయస్సప్పుడు, నా స్నేహితులొకరు మిషనరీలతో మా యింటికి వచ్చింది. మొదటి చర్చ జరిగిన ఒక నెలలోపు, నా ప్రశ్నలన్నీ స్పష్టంగా జవాబివ్వబడినవి. పునఃస్థాపన గురించి సందేశముల యొక్క యధార్ధతను గూర్చి పరిశుద్ధాత్మ సాక్ష్యమిచ్చుటను నేను అనుభూతిచెందాను. అది నేను ఎప్పుడూ భావించని

తరహాలో ఉన్నది, మరియు ఆ సమస్తము సత్యమని నేను ఎరుగుదును.

అయినప్పటికిని, నేను ఇదివరకటి కంటె ఎక్కువ తిరస్కారము మరియు వ్యతిరేకతను అనుభవించాను. నేను ఒంటరిగా భావించాను, అలసిపోయాను, మరియు కలవరపడ్డాను. నేను సరైనది చేయుచున్న యెడల, నేను ఎందుకంత దుర్దశను ఎదుర్కొంటున్నాను? నా శ్రమలు నాకు ఎందుకు మేలైనవో నేను గ్రహించలేదు. పాఠశాల మధ్యలో కూడ, మిషనరీలు ఉపవాసముండి ప్రార్థించుట నాకు బోధించారు. విషయాలు భరించలేనివిగా అయినప్పుడు నా హృదయమును నేను క్రుమ్మరించాను మరియు వెంటనే ఆత్మ యొక్క ఓదార్పును అనుభూతిచెందాను.

నా బాప్తీస్మము యొక్క వారము శ్రమలతో నిండెను. వేరొకరి స్థానములో నేను పనిచేయుటకు నేను నా బాప్తీస్మము మానకపోతే మా బాస్ నా ఉద్యోగం తీసేస్తానని బెదరించాడు, చివరకు మూత్రపిండాలలో రాళ్ళతో నేను హాస్పిటలు పాలయ్యాను, మరియు నా తల్లిదండ్రులు నన్ను మా యిల్లు విడిచి వెళ్ళమన్నారు. అనేక విషయాలు నా అదుపులో లేకపోవుటతో, నేను చేయగలిగినది కేవలము ప్రభువు వైపు తిరుగుట.

ఆ శ్రమలలో ప్రతిఒక్కటి నా ప్రయోజనము కొరకు మారినవి. అవి సువార్త యొక్క సిద్ధాంతములను గూర్చి నేను నేర్చుకొనుటకు నాకు సహాయపడినవి, అవి నా సాక్ష్యము కోసం పునాదిని నాకు అందించాయి.

**రచయత అమెరికా, ఐడాహోలో నివసిస్తున్నారు.**

© 2016 by అన్ని హక్కులు కలిగియున్నవి. అమెరికాలో ముద్రించబడినది. ఆమోదము: 6/15. అనువాద ఆమోదము: 6/15. Translation of *First Presidency Message, February 2016* యొక్క అనువాదము. Telugu. 12862 421.

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# వివాహము దేవుని చేత నియమించబడినది

*ప్రార్థనాపూర్వకంగా ఈ విషయాలను అధ్యయనం చేయుము మరియు ఏది పంచుకోవాలో తెలుసుకొనుటకు కోరుము. "కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన" గ్రహించుట దేవునియందు మీ విశ్వాసమును ఏవిధంగా హెచ్చించును మరియు దర్శించు బోధన ద్వారా మీ కావలి కాయువారిని ఏవిధంగా దీవించును? reliefsociety.lds.org ఎక్కువ సమాచారము కొరకు, చూడుము.*

ప్రవక్తలు, అపొస్తలులు, మరియు నాయకులు, "ఒక పురుషుడు మరియు ఒక స్త్రీ మధ్య వివాహము దేవునిచేత నియమించబడిందని మరియు కుటుంబము సృష్టికర్త యొక్క ప్రణాళికకు ప్రధానమైనదని గంభీరముగా ప్రకటించుట"[1] కొనసాగిస్తున్నారు.

పన్నెండు మంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ డి. టాడ్ క్రిస్టాఫర్‌సన్ చెప్పారు: "ఒక పురుషుడు మరియు స్త్రీ యొక్క వివాహముపై కట్టబడిన ఒక కుటుంబము దేవుని యొక్క ప్రణాళిక వృద్ధి చెందుటకు శ్రేష్టమైన అమరిక. . . .

" . . . వివాహము యొక్క దైవిక క్రమమును మనము లేక ఏ ఇతర మర్త్యుడు మార్చలేడు."[2]

బొన్నీ ఎల్. ఆస్కార్‌సన్, యువతుల ప్రధాన అధ్యక్షురాలు చెప్పారు: "వారి వివాహ పరిస్థితి లేక పిల్లల సంఖ్య ఏదైనప్పటికిని, ప్రతీఒక్కరు, కుటుంబ ప్రకటనలో వివరించబడిన ప్రభువు యొక్క ప్రణాళిక యొక్క సంరక్షకులుగా ఉండగలరు. అది ప్రభువు యొక్క ప్రణాళిక, అయిన యెడల అది కూడ మన ప్రణాళిక కావలెను!"[3]

ఎల్డర్ డి. టాడ్ క్రిస్టాఫర్‌సన్ కొనసాగించారు: "మీలో కొందరు తగిన అవకాశములు లేకపోవుట, స్వలింగ ఆకర్షణ, శారీరక లేక మానసిక బలహీనతలు, లేక కేవలము వైఫల్యము భయము వంటివి కలిపి కారణముల వలన వివాహము యొక్క దీవెన నిరాకరించబడ్డారు. . . . లేక మీరు వివాహము చేసుకొనియుండవచ్చు, కాని ఆ వివాహము ముగించబడింది. . . . మీలో కొందరు వివాహితులు కాని పిల్లలను కనలేరు. . . .

"అయినప్పటికిని, . . . ప్రతీఒక్కరు ప్రతీ తరములో దైవిక ప్రణాళిక యొక్క ప్రాముఖ్యతకు తోడ్పడగలరు."[4]

### *అదనపు లేఖనాలు*

ఆదికాండము 2:18–24; 1 కొరింథీయులకు 11:11; సిద్ధాంతము మరియు నిబంధనలు 49:15–17

### *జీవిస్తున్న వృత్తాంతములు*

యువకుల ప్రధాన అధ్యక్షత్వములో మాజీ మొదటి సలహదారుడు, సహోదరుడు లారీ ఎమ్. గిబ్సన్, ఇప్పుడు తన భార్య అయిన షర్లే చెప్పినప్పుడు గుర్తు చేసుకున్నారు:

"'మీరు నాకంటే ప్రభువును ఎక్కువగా ప్రేమిస్తున్నారని నాకు తెలుసు కనుక, నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను.' . . .

"ఆ జవాబు నా హృదయాన్ని తాకింది. . . .

" . . . (మరియు) సమస్తముకు పైగా నేను ప్రభువును ప్రేమించానని ఆమె ఎల్లప్పుడు భావించాలని నేను కోరాను."[5]

పన్నెండు మంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ డేవిడ్ ఎ. బెడ్నార్: "ప్రభువైన యేసు క్రీస్తు ఒక నిబంధన వివాహ అనుబంధములో కేంద్ర బిందువు. . . . ఒక స్త్రీ ఒక మూల మరియు మరొక మూల ఒక పురుషుడు ఆధారంగా, (ఒక) త్రిభుజము యొక్క శిఖరంగా రక్షకుడు ఉండుటను (ఊహించుము). పురుషుడు, మరియు స్త్రీ వ్యక్తిగతంగా మరియు స్థిరంగా 'క్రీస్తు నొద్దకు వచ్చి' మరియు 'ఆయనయందు పరిపూర్ణులగుటకు' ప్రయాసపడినప్పుడు వారి మధ్య అనుబంధములో జరుగుదానిని ఇప్పుడు ఆలోచించుము (మొరోనై 10:32). విమోచకుని వలన మరియు ద్వారా, పురుషుడు మరియు స్త్రీ కలిసి దగ్గరవుతారు."[6]

**వివరణలు**

1. "కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన" *Liahona,* Nov. 2010, 129.
2. D. Todd Christofferson, "Why Marriage, Why Family," *Liahona*, May 2015, 52.
3. Bonnie L. Oscarson, "Defenders of the Family Proclamation," *Liahona*, May 2015, 15.
4. D. Todd Christofferson, "Why Marriage, Why Family," 52.
5. Larry M. Gibson, "Fulfilling Our Eternal Destiny," *Ensign*, Feb. 2015, 21–22.
6. David A. Bednar, "Marriage Is Essential to His Eternal Plan," *Liahona,* June 2006, 54.

### *దీనిని ఆలోచించుము*

ఏవిధంగా నేను వ్యక్తిగతంగా మరియు స్థిరంగా “క్రీస్తునొద్దకు వచ్చుటకు” ప్రయాసపడుచున్నాను?

© 2016 by అన్ని హక్కులు కలిగియున్నవి. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/15. అనువాద ఆమోదము: 6/15. Translation of *Visiting Teaching Message, February 2016* యొక్క అనువాదము. Telugu 12862 421